మంత్రి హరీశ్‌రావు రోడ్‌షోలకు పోటెత్తిన జనం

అక్కన్నపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పక్కన మంత్రి హరీష్‌రావు

అక్కన్నపేట: మండల కేంద్రంలో జరిగిన రోడ్డు షోకు హాజరైన ప్రజలు

కరీంనగర్, నవంబర్ 21(నమస్తే తెలంగాణ)/చిగురుమామిడి : హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు మద్దతుగా ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు మంగళవారం నియోజకవర్గంలో నిర్వహించిన రోడ్‌షోలకు జనం పోటెత్తారు. చిగురుమామిడితో పాటు కోహెడ, అక్కన్నపేట మండలకేంద్రాల్లో రోడ్‌షోలు జరుగగా, ఆయనకు ఘనస్వాగతం పలికారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు నుంచి ప్రధాన వీధుల గుండా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు. మహిళలు కోలాటాలతో, యువకులు, ఒగ్గు కళాకారుల నృత్యాలతో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, రామోజు కృష్ణమాచారి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు అందె సుజాత, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు జక్కుల రవి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి మల్లేశం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

సైదాపూర్ : అమ్మనగుర్తిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చిగురుమామిడి : రామంచలోకారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న మహిళలు

సైదాపూర్, నవంబర్21: మండలంలోని గుండ్లపల్లి, అమ్మనగుర్తి, ఎక్లాస్‌పూర్, దుద్దనపల్లి, రాయికల్‌తండా తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. గుండ్లపల్లి గ్రామంలో పలువురు యువకులు పార్టీలో చేరగా, బీఆర్ఎస్ ఎస్సీవిభాగం మండల అధ్యక్షుడు ఎల్కపల్లి రవీందర్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఈదులకంటి సంపత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

చిగురుమామిడిలో..

చిగురుమామిడి, నవంబర్ 21: హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ మహిళా నాయకులు ప్రచారం నిర్వహించారు. రామంచలో మహిళా గ్రామ అధ్యక్షురాలు సిద్ధంకి సారవ్వ ఆధ్వర్యంలో సతీశ్‌కుమార్ గెలుపు కోసం గ్రామ దేవత పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. సుందరగిరిలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత ఆధ్వర్యంలో మహిళలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రేకొండ బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని పలు గ్రామాల్లోనూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలి

- **పార్టీ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్‌బాబు**

మాట్లాడుతున్న వొడితల ఇంద్రనీల్‌బాబు

సైదాపూర్, నవంబర్ 21: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్‌బాబు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగించిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలవారికి న్యాయం చేసిందన్నారు. ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. మరోసారి కారుగుర్తుకు ఓటేసి ఆయనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కష్టపడి పనిచేయాలని కోరారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, ప్యాక్స్‌డైరెక్టర్ మునిపాల రవి, ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి, నాయకులు మునిపాల శ్రీనివాస్, కొత్త సూర్యప్రకాశ్‌రెడ్డి, రవి, రామస్వామి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

సైదాపూర్, నవంబర్21: మండలంలోని నల్లానితండాకు చెందిన యువకులు సుమారు 20మంది సర్పంచ్ బర్మావత్ అక్షయాశ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా, వారికి మంత్రి హరీశ్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, పార్టీ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో నల్లానితండా గ్రామ యువకులు ప్రశాంత్, రాజేందర్, అనిల్, బబ్లూ , సన్ని, రాజేశ్, తిరుపతి, ఈశ్వర్, అనిల్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్పంచ్ బర్మావత్ అక్షయాశ్రీనివాస్‌నాయక్, నాయకులు బర్మావత్ శంకర్‌నాయక్, కొత్త సూర్యప్రకాశ్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

'సతీశ్‌కుమార్ అందరివాడు'

మాట్లాడుతున్న సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గణేశ్

సైదాపూర్, నవంబర్21: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అందరివాడని సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాయికల్, రాయికల్‌తండాలో ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్ నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి చేశారన్నారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. కార్యకర్తలు ప్రచారానికి వెళ్లినప్పుడు ఆయాగ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బర్మావత్ అక్షయాశ్రీనివాస్‌నాయక్, దిశ కమిటీ సభ్యుడు బర్మావత్ శ్రీనివాస్‌నాయక్, ప్యాక్స్ డైరెక్టర్ చాడ ప్రకాశ్‌రెడ్డి, నాయకులు బర్మావత్ శంకర్‌నాయక్, వేమునూరి రమేశ్‌చారి, కొత్త సూర్యప్రకాశ్‌రెడ్డి, అశోక్, రమేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవాబ్‌పేట్ గ్రామస్తులతో మాట్లాడుతున్న ఏసీపీ కరుణాకర్ రావు

చిగురుమామిడి, నవంబర్ 21: ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏసీపీ తాండ్ర కరుణాకర్ రావు సూచించారు. మంగళవారం కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని చిగురుమామిడి, నవాబుపేట్‌లో ఫ్లాగ్‌మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, దాదాపు 80 మంది పోలీసులతో చిగురుమామిడి మండల కేంద్రం, నవాబుపేట్ గ్రామాల్లో కవాతు నిర్వహించామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు కేంద్ర సాయుధ బలగాలు జిల్లా అధికారులతో కలిసి పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ విపిన్ సింగ్, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి (తిమ్మాపూర్), రాజ్ కుమార్ (మానకొండూర్), ప్రదీప్ (కరీంనగర్ రూరల్) ఎస్ఐలు రాజేశ్ (చిగురుమామిడి), ప్రమోద్‌రెడ్డి (ఎల్ఎండీ), నర్సింహారావు (గన్నేరువరం) పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.